క్లుప్తంగా

విద్యార్థులకు ట్యాబ్‌ల అందజేత



దేవలో ట్యాబ్‌లు అందిస్తున్న ఎంపీపీ పూతినీడి పెద్ద, నాయకులు

పెనుగొండ: పోటీ ప్రపంచంలో తెలుగు విద్యార్థులను దీటుగా తీర్చిదిద్దుతున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని పెనుగొండ ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వరరావు(పెద్ద) అన్నారు. శుక్రవారం దేవలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థలో వినూత్న మార్పులు తీసుకువచ్చి పేద విద్యార్థులకు అండగా నిలుస్తున్నారన్నారు. వీటిని ప్రతీ విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ నల్లూరి సత్యనారాయణ, వైస్ ఎంపీపీ పాలపర్తి సుబ్రహ్మణ్యం, ఉప సర్పంచ్ సాకా సుబ్రహ్మణ్యం, వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు దంపనబోయిన బాబూరావు, మండల ఎస్సీ సెల్, బీసీ సెల్ కన్వీనర్లు పలివెల శ్రీను, కాసాని శ్రీను, విద్యా కమిటీ చైర్మన్ నేల పూడి చినబాబు తదితరులు పాల్గొన్నారు.

విశ్వకర్మ శిక్షణను వినియోగించుకోవాలి



రుస్తుంబాద లేసుపార్కులో విశ్వకర్మ శిక్షణను పరిశీలిస్తున్న వినోద్‌కుమార్

నరసాపురం రూరల్: విశ్వకర్మ వృత్తి నైపుణ్య శిక్షణతో ఆయా వర్గాల ప్రజలు ఆర్థికంగా ఎదిగేందుకు దోహదపడుతుందని రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఎండీ, సీఈఓ వి.వినోద్‌కుమార్ అన్నారు. నరసాపురం మండలం రుస్తుంబాద లేసు పార్కులో పీఎం విశ్వకర్మ ద్వారా టైలరింగ్ శిక్షణ కార్యక్రమాన్ని ఆయన శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన శిక్షణ పొందుతున్న వారితో మాట్లాడుతూ చేతివృత్తుల ద్వారా జీవనం సాగిస్తున్న వారికి పూర్తిస్థాయిలో శిక్షణను ఇచ్చి వారిని అన్ని విధాలా ప్రోత్సహించి వారిని అన్ని విధాలా ఆదుకోవాలన్నదే పీఎం విశ్వకర్మ కార్యక్రమ ఉద్దేశమన్నారు. అనంతరం సిబ్బందితో రివ్యూ మీటింగ్ నిర్వహించి పలు సూచనలు చేవారు. యూనివర్స్ యాప్‌లో రిజిస్ట్రేషన్ చేయాల్సిందిగా జిల్లా మేనేజర్‌కు ఆదేశాలు ఇచ్చారు. లేసు పార్కు పరిధిలో హస్తకళల రంగంలో ఉన్న మహిళలకు చేతి వృత్తులపై ఆధారపడి జీవిస్తున్న వారికి తగిన వృత్తి నైపుణ్య శిక్షణను ఇస్తామన్నారు. తద్వారా లేసు పార్కు అభివృద్ధికి సహకారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ డీపీఎం శ్రీనివాసులు, డీఎస్‌డీఓ కృష్ణారెడ్డి, సీసీ రమేష్ తదతరులు ఉన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష ప్రారంభం



మార్టేరులో ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

పెనుమంట్ర: రాష్ట్ర ప్రజలందరూ ఆరోగ్యంగా సుఖ సంతోషాలతో ఉండటమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని పెనుమంట్ర జెడ్పీటీసీ సభ్యురాలు కర్రి గౌరీ సుభాషిణి అన్నారు. మార్టేరు 2 సచివాలయ పరిధిలో శుక్రవారం రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును ఆమె ప్రారంభించారు. సర్పంచ్ మట్టాకుమారిరాము అధ్యక్షతన జరిగిన సభలో ఆమె మాట్లాడుతూ ప్రజలందరూ ఆనందంగా జీవించాలని విద్య వైద్యం వ్యవసాయ రంగాలకు అధిక నిధులు కేటాయించి అమలు చేస్తున్నారన్నారు. శిబిరంలో 441 మందికి వైద్యపరీక్షలు నిర్వహించగా, 12 మందికి శస్త్రచికిత్సలు అవసరమని గుర్తించారు. కార్యక్రమంలో ఎంపీపీ కర్రి వెంకట నారాయణరెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు కర్రి అనురాధ, గుడిమెట్ల లక్ష్మారెడ్డి, ఉపసర్పంచ్ కర్రి వేణుబాబు, వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు చిర్ల సత్యనారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రేపు చెకుముకి సంబరాలు

భీమవరం: జనవిజ్ఞాన వేదిక పశ్చిమగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి చెకుముకి సంబరాలు ఈనెల ఏడో తేదీ ఆదివారం ఉదయం 9 గంటలకు శ్రీ విష్ణు ఎడ్యుకేషన్ సొసైటీలోని విష్ణు హైస్కూల్లో నిర్వహించనున్నట్టు జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చింతపల్లి ప్రసాదరావు, జామాను రామలక్ష్మణరావు తెలిపారు. ప్రతి మండలం, పట్టణ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన గవర్నమెంట్ ప్రైవేట్ స్కూల్ విద్యార్థులు పాల్గొనాలని చెకుముకి జిల్లా కన్వీనర్ రేపాక వెంకన్న బాబు పేర్కొన్నారు. సైన్స్ మ్యాజిక్ ప్రయోగాలు కార్యక్రమాలు నిర్వహిస్తామని మల్లుల శ్రీనివాస్ తెలిపారు. మూడు గంటలకు బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి, డాక్టర్లు, ప్రజా ప్రతినిధులు పాల్గొంటారని పేర్కొన్నారు.

టెండర్ దశకు మంచినీటి పైప్‌లైన్స్ ప్రాజెక్ట్

- రూ.61.81 కోట్లతో మంచినీటి పైప్‌లైన్స్ ప్రక్షాళన
- అదనంగా మరో 4 ఓహెచ్‌ఆర్‌ల నిర్మాణం



భారీ విస్తీర్ణంలో ఉన్న నరసాపురం మంచినీటి కుళాయిచెరువు

నరసాపురం: నరసాపు మున్సిపాలిటీలో పాత పైప్‌లైన్‌లను పూర్తిగా ఆధునికీకరించడంతో పాటుగా అదనంగా ఓహెచ్‌ఆర్‌ల నిర్మాణం చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం గతేడాది నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. మున్సిపాలిటీలో రూ.61.81కోట్లుతో స్పెషల్ డ్రింకింగ్ ప్రాజెక్ట్ మంజూరు చేసింది. దీనికి సంబంధించి సాంకేతిక అనుమతులు ఇస్తూ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ జీవో నెంబర్ 15 గతంలోనే విడుదల చేసింది. ఈ కీలక ప్రాజెక్ట్‌కు సంబంధించి టెండర్ ప్రక్రియను వేగంగా పూర్తి చేయడానికి అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌తో పట్టణంలోని దాదాపు 45 ఏళ్ల దీర్ఘకాల సమస్యలకు పరిష్కారం లభించనుంది. జిల్లాలో ఎక్కడా లేని విధంగా నరసాపురం పట్టణంలో 70 ఎకరాల భారీ విస్తీర్ణంలో మంచినీటి చెరువుంది. మంచినీటి చెరువులో ఎప్పుడూ 586 మిలియన్ లీటర్ల నీరు అందుబాటులో ఉంటుంది. మంచినీటి సరఫరాకు మూడు రిజర్వాయర్లు ఉన్నాయి. 60వేల జనాభా ఉన్న పట్టణంలో 8,760 గృహ కుళాయి కనెక్షన్లు, 120 పబ్లిక్ కుళాయిలు, 596 వాణిజ్య కనెక్షన్లు ఉన్నాయి.

పైప్‌లైన్స్ శిథిలం కావడంతోనే చిక్కు

మునిసిపల్ లెక్కల ప్రకారం ఏ ఇబ్బందిలేకుండా రెండు పూటలా కుళాయిల ద్వారా మంచినీరు అందించవచ్చు. అయితే అసలు చిక్కంతా పైప్‌లైన్స్ శిథిలం కావడం వల్లే వస్తోంది. కుళాయి చెరువు పక్కన ఉన్న ప్రాంతాలకు కూడా మంచినీరు సవ్యంగా అందని పరిస్థితి. పైప్‌లైన్లు బాగోలేక పోవడంతో తక్కువ ప్రెషర్‌తో నీటిని వదులాల్సి వస్తుంది. దీంతో కుళాయిల ద్వారా నీళ్లు సవ్యంగా రావడం లేదు. ఒకవేళ ఎక్కువ ప్రెషర్‌తో నీటిని వదిలితే పైప్‌లైన్స్‌కు ఇంకా పెద్దసంఖ్యలో లీకేజీలు ఏర్పడే పరిస్థితి ఉంది. పైప్‌లైన్‌ల లీకేజీలు కారణంగా రాయిపేట, రుస్తుంబాద, స్టేషన్‌పేట, చినమామిడిపల్లి, వీవర్స్‌కాలనీ, వైఎస్సార్‌నగర్, నందమూరికాలనీ ప్రాంతాల్లో నీటి ఎద్దడి నెలకొంది. శివారు ప్రాంతాల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉంది.

పట్టించుకోని గత పాలకులు

పట్టణంలోని పొన్నపల్లి, మాధవాయిపాలెం, చిమామిడిపల్లి ఓఎన్జీసీ కాలనీ, జవదాలవారిపేట, లాకుపేట ప్రాంతాల్లో నీటి కొరత ఉంది. ఇది దశాబ్దాలుగా వేధిస్తున్న సమస్య. 1956లో మున్సిపాలిటీ ఏర్పడింది. 45 ఏళ్ల క్రితం నిర్మించిన పైప్‌లైన్‌లను ఆధునికీకరించాలనే ఆలోచన గత టీడీపీ ప్రభుత్వం చేయలేదు. స్థానికఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు కృషితో మంచినీటి సరఫరా మెరుగుదలకు స్పెషల్ ప్రాజెక్ట్ మంజూరు చేయించడమే కాకుండా టెండర్ల ప్రక్రియ పూర్తి చేయించాలని అధికారులను ఆదేశించారు.

ప్రాజెక్ట్ స్వరూపం

పట్టణంలో ప్రస్తుతం 3 ఓహెచ్‌ఆర్‌లు ఉన్నాయి. స్పెషల్ ప్రాజెక్ట్‌లో భాగంగా మరో నాలుగు ఓహెచ్‌ఆర్‌ల నిర్మాణం చేపట్టనున్నారు. ప్రస్తుతం 96 కిలో మీటర్లు మేర పైప్‌లైన్‌లు ఉన్నాయి. వీటిలో 40 కిలోమీటర్లు మేర పైప్‌లైన్‌లు పూర్వం ఎప్పుడో వేసినవే. వాటిని పూర్తిస్థాయిలో ఆధునీకరిస్తారు. దీనికి తోడుగా కొత్తగా దాదాపు మరో 30 కిలో మీటర్లు మేర శివారు ప్రాంతాలకు పైప్‌లైన్‌లు నిర్మించనున్నారు. నీటిశుద్ధి కేంద్రాన్ని పూర్తిస్థాయిలో ఆధునీకరించబోతున్నారు.

మంచినీటి సరఫరాలో ఇబ్బందులు ఉండవు



నరసాపురంలో భారీ విస్తీర్ణంలో మంచినీటి చెరువు ఉంది. కానీ పైప్‌లైన్స్ వల్లే ఇబ్బందులు ఉన్నాయి. కానీ ఈ సమస్య ఇక ఉండదు. రూ.61.81 కోట్లుతో పట్టణంలో స్పెషల్ డ్రింకింగ్ ప్రాజెక్ట్‌కు ఎమ్మెల్యే చొరవ చూపించారు. చాలా ప్రాంతాల్లో కొత్త పైప్‌లైన్‌లు వేస్తారు. ఇక వేసవిలో కూడా నీటి ఇబ్బంది అనేది ఉండదు. త్వరలో పనులు ప్రారంభం కాబోతున్నాయి.

–బర్రి శ్రీవెంకటరమణ, మునిసిపల్ చైర్‌పర్సన్

పారదర్శకంగా పేదలకు సంక్షేమం



వృద్ధురాలిని ఆత్మీయంగా పలుకరిస్తున్న గుడాల శ్రీహరి గోపాలరావు

పోడూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో పారదర్శకంగా అర్హులైన పేదలకు సంక్షేమం అందుతుందని వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్ చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు అన్నారు. పోడూరు మండలం కొమ్ముచిక్కాలలో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించి, ఇంటింటికీ అందించిన సంక్షేమాన్ని వివరించారు. ఆత్మీయ పలకరింపులతో వారి మద్దతు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ సచివాలయం, వలంటీరు వ్యవస్థలతో ఎలాంటి అవినీతికి తావు ఇవ్వకుండా పాలన సాగిస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో మహిళలు, అవ్వాతాతలు, రైతులు, యువత అన్ని వర్గాల వారు సీఎం జగన్‌కు అండగా నిలిచి మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో పోడూరు జెడ్పీటీసీ సభ్యుడు గుంటూరి పెద్దిరాజు, ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, వైఎస్సార్ సీపీ నాయకులు గుంటూరి చంటి రాజు, వీరవల్లి దుర్గారావు, యరక రాజు పెద్దిరాజు, దుర్గా ప్రసాద్ రాజు, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టరు పెదపాటి పెద్దిరాజు, వైఎస్సార్ సీపీ జిల్లా యూత్ అధ్యక్షుడు కుంచల పల్లి విన్స్టన్ బాబు పాల్గొన్నారు.

అవ్వాతాతలకు ఆనందం పంచిన సీఎం జగన్



నరసాపురం రూరల్: సరిపల్లిలో పింఛన్ అందిస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు



యలమంచిలి: ఏనుగువానిలంకలో కొత్త పింఛన్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

పాలకొల్లు అర్బన్: పింఛన్ల నగదు పెంచి అవ్వాతాతల మోములో ఆనందం నింపిన ఘనత సీఎం జగన్‌కే దక్కిందని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్ చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. పాలకొల్లు మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం పింఛన్ల వారోత్సవాల్లో భాగంగా మండలంలో కొత్తగా పింఛన్లు మంజూరైన లబ్ధిదారులకు రూ.3 వేలు నగదు వృద్ధులకు అందజేసి మాట్లాడారు. 2019 అసెంబ్లీ ఎన్నికలకు ముందు అవ్వాతాతల పింఛన్లు రూ.3 వేలు వరకు పెంచుతానని ఇచ్చిన హామీ నెరవేర్చి వృద్ధుల కళ్లలో ఆనందం నింపారన్నారు. పేదల సంక్షేమం కోసం కృషి చేసిన వ్యక్తి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని, రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మరలా సీఎంగా వైఎస్ జగన్‌నే ఎన్నుకోవాలని సూచించారు. మండలంలో 166 మందికి కొత్త పింఛన్లు మంజూరైనట్లు గుడాల గోపి చెప్పారు. అలాగే ఇప్పటికే 9196 మంది లబ్ధిదారులకు పింఛన్లు అందజేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ చిట్టూరి కనకలక్ష్మి, జెడ్పీటీసీ నడపన గోవిందరాజుల నాయుడు, వైస్ ఎంపీపీ యన్నాబత్తుల నాగేశ్వరరావు, పడవల సునీల్‌బాబు, పార్టీ మండల కన్వీనర్ విప్పర్తి ప్రభాకర రావు పాల్గొన్నారు.

వీవర్స్‌కాలనీలో...

పట్టణంలోని వీవర్స్‌కాలనీ, హౌసింగ్‌బోర్డు సచివాలయాల వద్ద నిర్వహించిన పింఛన్ల వారోత్సవాల్లో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, పట్టణ పార్టీ అధ్యక్షుడు చందక సత్తిబాబు, గుడాల సాయి బాలాజీ, ఆలయాల చైర్మన్‌లు జోగి వెంకటేశ్వరరావు, నంబూరి శ్రీ గంగా పవన్, చినిమిల్లి గణపతిరావు, చెన్ను విజయ్, పెచ్చెట్టి కృష్ణాజీ, మోర్త గిరీష్, బండి రమేష్, శీలం సూరిబాబు, రావి నాగేశ్వరరావు తదితరులు పాల్గొని నూతనంగా పింఛన్లు మంజూరైన అవ్వాతాతలకు పింఛన్లు అందజేశారు. అలాగే పెదగరువులో నిర్వహించిన పింఛన్ల వారోత్సవాల్లో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ విప్పర్తి ప్రభాకరరావు పాల్గొని పింఛన్లు పంపిణీ చేశారు.

మాట నిలబెట్టుకున్న సీఎం జగన్

నరసాపురం రూరల్: ఇచ్చిన మాటను నిలబెట్టుకునే వ్యక్తి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని సరిపల్లి సర్పంచ్ ఈదా సురేష్, ఎంపీటీసీ సభ్యుడు చిన్నం వెంకట్రావు పేర్కొన్నారు. మండలంలోని సరిపల్లి గ్రామంలో శుక్రవారం సచివాలయ సిబ్బందితో కలిసి పెంచిన పింఛన్లతో పాటు నూతన పింఛన్లను లబ్ధిదారులకు అందజేశారు.

యలమంచిలిలో..

యలమంచిలి: పింఛన్‌దారులకు సంక్రాంతి పండుగ ముందుగానే వచ్చిందని ఏనుగువానిలంక మాజీ సర్పంచ్, వైఎస్సార్ సీపీ నాయకుడు వినుకొండ రవి అన్నారు. గ్రామంలో కొత్తగా వచ్చిన పింఛన్‌దారులకు శుక్రవారం ఆయన సర్పంచ్ ఈద ప్రమీలతో కలసి పింఛన్ డబ్బులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న పార్టీలు, కులాలు, మతాలు, వర్గాలు చూడకుండా ప్రజలకు ప్రభుత్వ పథకాలు అర్హతే ప్రామాణికంగా అమలుచేయడం వలన రాష్ట్ర ప్రజలందరికీ న్యాయం జరిగిందన్నారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు ఉల్లంపర్తి జాన్‌బాబు, మల్లుల ఏడుకొండలు వైఎస్సార్ సీపీ నాయకులు గొలికారి తాతాజీ, వినుకొండ రాంబాబు, దిడ్ల కుమార్, పాలపర్తి ఇమ్మానుయేలు, పాలపర్తి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ బాలరాముని అక్షింతల అందజేత



సిద్ధాంతంలో బాలరాముని అక్షింతలతో గ్రామోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

పెనుగొండ: శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర బాలరాముని పవిత్ర అక్షింతలు సిద్ధాంతంలో ఇంటింటికీ పంపిణీ చేశారు. శుక్రవారం సిద్ధాంతంలోని వినాయకుని గుడి పద్మశ్రీ కాంప్లెక్ సమీపంలో ఇటీవల నూతనంగా నిర్మించిన రామాలయం నుంచి, శ్రీరామచంద్రుని చెంత కొద్దిరోజులుగా నిత్య పారాయణతో శక్తిపొందిన బాల రాముని అక్షింతలను 100 మందికి పైగా హిందూ సేవకులు గ్రామోత్సవం నిర్వహిస్తూ ఇంటింటికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల ప్రముఖ్ రామోజు శివప్రసాద్, ఆలయ కమిటీ సభ్యులు, జుత్తిగ పెద సత్యనారాయణ, సవరం సత్యనారాయణ, ఆకే నరసింహమూర్తి, జుత్తిగ మణిబాబు, రాగు రాము పాల్గొన్నారు.

ప్రతిభను వెలికి తీసేందుకు క్రీడలు దోహదం



నరసాపురం రూరల్: ఆడుదాం ఆంధ్ర ముగింపు కార్యక్రమంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ



పాలకొల్లు అర్బన్: ఆడుదాం ఆంధ్ర టీ షర్టులను అందజేస్తున్న ఎంపీడీవో సంగాని వెంకటేశ్వరరావు

నరసాపురం రూరల్: యువతీ, యువకుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు క్రీడలు ఎంతగా దోహదపడతాయని మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ పేర్కొన్నారు. నరసాపురం పట్టణంలో ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీల ముగింపు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నరసాపురం అర్బన్ నుంచి 15 సచివాలయాల్లో నిర్వహించిన ఆడుదాం ఆంధ్ర పోటీల్లో 307 టీమ్‌లు, 173 మ్యాచ్‌లు నిర్వహించగా 3,070 మంది క్రీడాకారులు పాల్గొన్నారన్నారు. ఈ పోటీల్లో ప్రతి సచివాలయం నుంచి బెస్ట్ ప్లేయర్స్‌ను సెలెక్ట్ చేసి 1,710 మందిని మండల స్థాయికి ఎంపిక చేశామన్నారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, కౌన్సిలర్లు, సచివాలయ సిబ్బంది అభినందించారు.

ఆడుదాం ఆంధ్ర టీ షర్టులు పంపిణీ

పాలకొల్లు అర్బన్: ఆడుదాం ఆంధ్ర గ్రామ స్థాయి పోటీలు శుక్రవారంతో ముగిశాయి. మండల స్థాయి పోటీలకు సన్నాహాలు చేస్తున్నారు. మండలంలోని లంకలకోడేరు, శివదేవునిచిక్కాల, చింతపర్రు, ఆగర్తిపాలెం గ్రామాల్లో మండల స్థాయి పోటీలను నిర్వహించనున్నారు. దీనికి సంబంధించి షెడ్యూలను సిద్ధం చేస్తున్నట్లు ఎంపీడీఓ సంగాని వెంకటేశ్వరరావు శుక్రవారం విలేకరులకు తెలిపారు. ఈ నెల 7 నుంచి మండల స్థాయి పోటీలు నిర్వహిస్తామన్నారు. అలాగే సచివాలయానికి సంబంధించి ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకున్న క్రీడాకారులకు టీషర్టులు, టోపీలు ప్రభుత్వం సరఫరా చేసిందన్నారు. సచివాలయాల వారీగా క్రీడాకారుల అందజేస్తున్నామన్నారు. వాలీబాల్, క్రికెట్, కబడ్డీ, బాల్ బాడ్మింటన్, ఖోఖో పోటీలను నిర్వహించడానికి గ్రామ స్థాయిలో క్రీడాకారులను ఎంపిక చేసి మండల స్థాయి పోటీలకు సిద్ధం చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ పోటీలను ఎంఈఓ గుమ్మళ్ల వీరాస్వామి, ఈఓపీఆర్‌డీ కేఎం వైభవతి తదితరులు పాల్గొన్నారు.

రేపు చాంబర్స్ జూనియర్ కళాశాలలో స్కాలర్‌షిప్ టెస్ట్

పాలకొల్లు సెంట్రల్: విద్యార్థుల ప్రతిభను గుర్తించేందుకు మెరిట్ స్కాలర్‌షిప్ టెస్టులు నిర్వహిస్తున్నామని చాంబర్స్ ఎడ్యుకేషన్ సొసైటీ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ తోట ఓల్గా శుక్రవారం తెలిపారు. ఈ మెరిట్ స్కాలర్‌షిప్ టెస్టులు పదో తరగతి చదువుకునే విద్యార్థులకు పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించడానికి ఎంతగానో దోహదపడుతుందన్నారు. చాంబర్స్ జూనియర్ కళాశాలలో ఈ నెల 7న మధ్యాహ్నం 2 గంటలకు ఈ మెరిట్ టెస్ట్ నిర్వహిస్తామన్నారు. ఈ టెస్ట్‌లో అత్యుత్తమ ప్రతిభ కనభరిచిన విద్యార్థులకు మొదటి బహుమతిగా రూ. 20 వేలు, ద్వితీయ బహుమతి రూ. 15 వేలు, తృతీయ బహుమతి రూ. 10 వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. అలాగే 11 మంది విద్యార్థులకు కన్సోలేషన్ బహుమతులుగా ఒక్కొక్కరికి రూ. 5 వేలు చొప్పున ఫీజులో రాయితీ రూపంలో ఇవ్వనున్నట్లు తెలిపారు.

గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగవంతం



తూర్పుపాలెంలో మహిళలతో మాట్లాడుతున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

పెనుగొండ: నియోజకవర్గంలోని గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. శుక్రవారం తూర్పుపాలెంలో మహిళలతో మాట్లాడారు. మౌలిక సదుపాయాల కల్పన ప్రథమ ప్రాధాన్యత నిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ప్రతీ సచివాలయం పరిధిలో రూ.20 లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. కొన్ని సచివాలయాల్లో ఇప్పటికే పనులు పూర్తయ్యాయన్నారు. కొన్ని పురోగతిలో ఉన్నాయన్నారు. వీటితో పాటు కోట్లాది రూపాయల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతోనూ పనులు చేపట్టినట్లు తెలిపారు. త్వరలోనే వీటిని ప్రారంభించనున్నట్లు చెప్పారు. కమ్యూనిటీ భవన నిర్మాణాలు సైతం ప్రారంభమయ్యాయన్నారు. జగనన్న కాలనీల్లోనూ పనులు వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వరరావు(పెద్ద), ఆచంట మండల సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్, విద్యా మౌలిక వసతుల కల్పన కార్పొరేషన్ డైరెక్టరు కొవ్వూరి వేణుమాధవ రెడ్డి, కొవ్వూరి చిన్న, మేడపాటి సాయి చంద్రమౌళీశ్వర రెడ్డి, నూలి తాతాజీ, మేడిచర్ల పండు ,పలివెల శ్రీను, వనమరాజు పాల్గొన్నారు.

వలంటీర్‌కు పరామర్శ

అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పెనుగొండకు చెందిన వలంటీరు పడాల సుదర్శన్ రెడ్డిని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరకువాడ శ్రీరంగనాథరాజు పరామర్శించారు. శుక్రవారం తణుకులోని సుధా ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. వీరితో పాటు తమనంపూడి ఆదిలక్ష్మిని పరామర్శించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి మేడపాటి సాయి చంద్రమౌళీశ్వర రెడ్డి, విద్య మౌలిక వసతుల కార్పొరేషన్ డైరెక్టరు కొవ్వూరి వేణుమాధవ రెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం ప్రభుత్వ లక్ష్యం



సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న వైస్ ఎంపీపీ గొల్లపల్లి శ్రీనివాసరావు

యలమంచిలి: రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా జగనన్న ప్రభుత్వం పాలన సాగిస్తుందని వైస్ ఎంపీపీ గొల్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. కనకాయలంక తుఫాన్‌షెల్టర్ వద్ద గడప గడపకు మన ప్రభుత్వ నిధులు రూ.10 లక్షలతో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు శుక్రవారం ఆయన కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేస్తున్న సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పెద్ద మనస్సును ప్రజలంతా అర్థం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ మద్దా శ్రీనివాసరావు వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు వలవల ప్రసాద్, వైఎస్సార్ సీపీ నాయకులు పులి సుబ్రహ్మణ్యం, వలవల నరసింహమూర్తి, యన్నాబత్తుల సుధీర్ పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులపై సోషల్ ఆడిట్



కొత్తపేటలో ఉపాధి హామీ సోషల్ ఆడిట్ గ్రామ సభలో పాల్గొన్న అధికారులు

పాలకొల్లు అర్బన్: గత ఏడాది కొత్తపేట గ్రామంలో నిర్వహించిన ఉపాధి హామీ పనులకు సంబంధించి నిర్వహించే సోషల్ ఆడిట్ పారదర్శకంగా ఉండాలని గ్రామ సర్పంచ్ కవురు భారతి సూచించారు. మండలంలోని కొత్తపేట గ్రామ సచివాలయం వద్ద శుక్రవారం సోషల్ ఆడిట్‌లో భాగంగా గ్రామ సభ నిర్వహించారు. ఎంఈఓ ఆర్ఎస్‌పీఎస్ గంగాధర శర్మ, పంచాయతీ కార్యదర్శి ఓదూరి సూర్యప్రకాశరావు (రాజా), సచివాలయ కార్యదర్శి జానకిరామచంద్ర, వైఎస్సార్ సీపీ నాయకులు కవురు భాస్కరబాబు, కవురు గాంధీ తదితరులు పాల్గొన్నారు.